

# ప్రాప్తకాలజ్ఞత

'ద్వారకా'

మహా శివరాత్రి పర్వదినం. ఊరంత కోలాహలంగా ఉన్నది. శివరాత్రి నాడు రాత్రి పూట జాగరణం చేయాలనే నియమం పూర్వీకులు ఎందుకు పెట్టారో మరి! నేటి న్యాయాన్ననుసరించి వారు పవిత్ర కార్యాల కోసం జాగరణ ఉండాలన్నారో, పాపిష్టి పనుల కోసమో? ఏది ఏమైనా సంప్రదాయం కొనసాగుతున్నది ఇప్పుడు కూడా. అయితే కొంత మార్పుతో- పేకాట, పొట్టాట, పులి-రాజు, బొమ్మాబొరుసు వగైరా జూదా లాడుతూ కొందరు జాగరణ చేస్తున్నారు. ఈ జన్మ కిదే శివరాత్రి అన్నట్లు మరి కొందరు సాయంత్రం ఆరు గంటలు మొదలు ఉదయం ఆరు గంటల వరకు సినిమాలు చూస్తూ అనిమిషు లవుతున్నారు. కేవలం దైవ ధ్యానంతోనే తెల్లవారుతున్న నిష్ఠాగరిష్ఠులు కూడా ఉండి ఉంటారు ఏ కొండ కోనల్లోనో.

జూద మాడుతూ, సినిమాలు చూస్తూ దైవ కార్యాన్ని నెరవేరుస్తున్నా మనుకునే వారంటే నా కంతగా గిట్టదు. వారందరూ ఆలోచన వదిలిపెట్టి చచ్చు అలవాట్లకు బానిసలైన వారని, పాత అలవాట్లు ఒక పట్టాన వదలని వారని-అనుకుంటూ ఉంటాను. పిల్లి శాపనార్థాలు కూడా పెడుతూ ఉండే మాట నిజం.

నాకు పండగలన్నా, పబ్బాలన్నా పెద్ద ఇంటరెస్టు లేదు. అలాగని అన్ని రోజులూ ఒకేలా గడుపుతానని కాదు. నాకు చేతినిండా పని ఉన్న రోజు పండగ. లేని రోజు ఎండగ. ఏమీ తోచదు. అంత పోగొట్టుకున్నట్లుగా ఉంటుంది.

నా శ్రీమతి మాత్రం నాకు పూర్తి విరుద్ధం. ప్రతి పండగనూ పరమనిష్ఠతో జరుపుతూ ఉంటుంది.

"పండగపూట కూడా దేవుడు, దైవం, పూజ, పురస్కారాలు ఏమీ అక్కర్లేదు. ఇంటి పట్టున ఉండకుండా ఎప్పుడూ ఆ పని, ఈ పని అని తిరుగుతూ ఉండటం. ఇంట్లో ఉన్న కాసేపూ పుస్తకమో, పేపరో పట్టుకుని ముంగిలా కూచోటం. రామరామ! ఇంట్లో మనుషు లున్నారు, వాళ్ళతో నాలుగు మాటలు మాట్లాడదామని అనుకోడు. పుణ్యమూ లేదు, పురుషార్థమూ లేదు. ఇదేం మనిషో, ఏమో!" అని విసుక్కుంటూ ప్రతి పండక్కూ నా నెత్తిన అక్షింతలు చల్లుతూ ఉంటుంది విధిగా.

అ దేమంటే మా పొరుగింటి విశ్వనాథం గారి ప్రసక్తి తీసుకొస్తుంది. "ఆయన్ను చూడండి! పెళ్ళామంటే ఎంత ప్రేమో! ఇంట్లో ఆవిడ అడుగులకు మడుగు లొత్తుతుంటాడు. ఆయనకు ఎంత భక్తో! ప్రతి పండగనూ ఎంతో కోలాహలంగా జరుపుతుంటాడు. మనమూ ఉన్నాం ఎందుకూ? లోకాన్ని ఉద్ధరించేందుకు! ఇంటినీ, ఇల్లాల్నీ పట్టించుకోని మగవా డేం మగవాడండీ?" అంటూ విసుర్లు విసురుతుంటుంది నా పౌరుషాన్ని రెచ్చగొట్టేందుకు.

నాలో నేను నవ్వుకుంటూ ఉంటాను. "నీకు నేను మాత్రం ఏం తక్కువ చేశాను? నలుగురు పిల్ల లున్నారు. రేపటికి ఎలాగా అనే దిగుల్లేదు. న న్నింకా ఎందుకు సతాయిస్తావు?" అని నవ్వుతూనే ఆమెతో అంటాను.

"ఆఁ! మహా ఇచ్చార్లెండి ఎలాగైతే నేం నలుగురు పిల్లల్ని" అని ముసి ముసి నవ్వులు నవ్వుతూ వెళ్ళిపోతుంది వంటింట్లోకి. ఆమె బారి నుంచి తప్పించుకోటానికి నా కదో తారకమంత్రం.

విశ్వనాథం గారు సేల్సు టాక్స్ ఇన్‌స్పెక్టర్. నుదుట విభూతి రేఖలు, కుంకుమ బొట్టు, చెవులో తులసీదళాలు లేకుండా ఆయన్ను ఎప్పుడూ నేను చూడలేదు. క్రమం తప్పకుండా దేవాలయానికి వెళ్తొస్తుంటాడు. ప్రతి సంవత్సరం విధిగా తిరుపతి వేంకటేశ్వర స్వామికి కళ్యాణోత్సవం జరిపిస్తుంటాడు. ఆయన ఇ ల్లో సూపర్ బజార్‌లా ఉంటుంది. ఫ్రిజ్, కలర్ టీవీ, వీసీఆర్, స్కూటరు ఇంకా ఏవేవో వాటి పేర్లు కూడా తెలియదు నాకు. అన్నీ ఉన్నాయి. ఆయనకూ, నాకూ పోలి కేమిటీ? అడిగొచ్చిన మహానుభావుడు విశ్వనాథంగారు. అందుకే ఆయనలో అన్ని మంచి లక్షణా లున్నాయి.

ఈ శివరాత్రికి కూడా శ్రీమతి ఉపవాస మున్నది. ఉదయం, సాయంత్రం, శివాలయానికి వెళ్ళి పూజలు చేసి వచ్చింది. శ్రీమతి ఉపవాసమున్నా నన్ను మాత్రం అభోజనం ఉంచదు. ఉదయం టిఫిను, మధ్యాహ్నం భోజనం యథావిధిగా అమరుస్తుంది పాపం. పండగ రోజు కాబట్టి ఆఫీసుకు సెలవిచ్చారు. ఊరికే ఇంట్లో ఉండాలంటే విసుగ్గా ఉంది. బయటికి పోయి చేద్దామంటే పని లేదు.

శరీరం ఊరికే ఉన్నా మనను ఊరికే ఉండదు. తల నిండా ఎడతెగని ఆలోచనలు మునురుకున్నాయి.

కొద్ది నెలల్లో ఉద్యోగ విరమణ చెయ్యబోతున్నాను. ఉన్న పని కాస్తా ఊడిపోతుంది. ఆ పైన ఏం చేయాలి? ఇది ప్రస్తుతం నన్ను పీడిస్తున్న సమస్య. నా కంటే ఎక్కువగా ఆఫీసులో నా కొలీగ్సును పీడిస్తున్న సమస్య.

'వస్తే రానీ కష్టాల్, నష్టాల్ - పోతే పోనీ సతుల్, హితుల్' వంటి మనస్తత్వం నాది. నిజానికి సమస్యలు ఎదురైనప్పుడు పరిష్కారాలు కూడా తయారుగానే ఉంటా యనే నమ్మకం ఉన్నవాడిని నేను. అందుకే మనసులో భీతి ఉన్నా బయటికి మాత్రం గంభీరంగానే ఉన్నాను. కాని మన చుట్టూ ఉన్నవాళ్ళు మనను మననుగా ఉండనివ్వరు.

"మీ పెద్దవాడైనా చేతికి వచ్చుంటే బాగుండేది" అని సానుభూతి చూపుతాడు రాఘవులు.

"సెంట్రల్ గవర్నమెంటులో రిటైనరోజే మనకు రావల్సిం దంతా పూలల్లో పెట్టి ఇచ్చేస్తారు. మన స్టేట్ గవర్నమెంట్ అలా కాదే, సంవత్సరాల తరబడి పెన్షను కేసులు నానబెడుతున్నారు. మా మామయ్య రిటైరై మూడేళ్ళు దాటుతున్నది. ఇంత వరకూ అతీ గతీ లేదు. ఆఫీసుల చుట్టూ కాళ్ళరిగేలా తిరుగుతున్నాడు. పాపం మీ కేసు ఎప్పటికి సెటి లవుతుందో!" వెంకట్రావు మాట లవి.

ఇలాంటి మాటలు వింటూ ఉంటే ఎంత ధైర్యంగా ఉన్నవాడైతే మాత్రం నీరుగారిపోకుండా ఎలా ఉండగలడు? అలాగే ఉన్నది నా పరిస్థితీ.

అవునూ, నా బోటిగాళ్ళ సమస్యను సూదులతోటీ, దబ్బనాలతోటీ కెలికి కెలికి బాధించకపోతే, దాని పరిష్కారానికి ఉద్యమించకూడదూ? ఇవాల్టి కోడలే రేపు అత్త అవుతుందన్న జ్ఞానం ఎందుకు లేదు వీళ్ళకు? వీళ్ళే మహా శాశ్వతంగా ఉద్యోగాల్లో పాతుకు పోయేట్లు మాట్లాడుతారు. ఏం మనుషులో!




★ రచన రవస ★

## మహాముని అగత్సుని తోరణగిరి (కేన్సరు) రాచకురుపుని నిర్మూలించే సిద్ధవైద్యము.

అల్సరు నుండి కేన్సరు వరకు రక్తములలోనున్న అణువు ధ్వంసం అగుట వలన ఈ వ్యాధులు వస్తాయి. అని యిప్పటి విజ్ఞానం నిర్ణయించిన నగ్నసత్యం. వ్యాధి దేనివలన సంభవించునో దాని చర్యవలననే ఈ వ్యాధి నిర్మూలించబడును. అన్న తత్వంతో " అమరి, ముప్పు, బ్రహ్మనీర్," అన్న మా ద్వితీయ మందులతో నిర్మూలించబడిన అణువును మరల జీవం పోసేది మా మందులు యొక్క ప్రతీతి.

మహాముని అగత్సుని "తోరణగిరి అభ్యాసశాల" అనే రాచపుండు (కేన్సరు) చికిత్స తాళపత్రాలు (కందరునాడి వాక్యం, వేలూరు.) భృగమహర్షి వ్రాసిన ("మృత్యం జీత్తువ") తాళపత్రాలు (భృగనాడి, మదరాసు.) నుండి పొందిన మందుల నమూనాలతో అన్ని రాచపుండ్లకు (మెదడు రాచపుండు తప్ప) రేడియంథెరపి పొందిన వాండ్లకు మరియు శస్త్ర చికిత్స పొందిన వాండ్లకు కూడ చికిత్స చేయబడును.

వ్యాధిగ్రస్తులు మరియు వ్యాధిగ్రస్తులుపై శ్రద్ధ వున్నవారు వ్యాధిగ్రస్తులు వ్యాధిగ్రస్తుల చికిత్స తాలూకు రిపోర్టులను పరీక్షించి మందులు యివ్వబడును. ఉత్తరాలు ఇంగ్లీషులో మాత్రమే వ్రాయాలి.

★ తపాలా ద్వారా మందులు యివ్వబడువు.★

## ఇంటర్‌నేషనల్ నవీన్ సిద్ధ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్.

13, ఎ అండ్ బీ, మొయిన్ రోడ్డు, మడిపాక్కం, మదరాసు - 91.

సంప్రదించువేళలు - ఉదయం 9 నుండి 12 గంటల వరకు ★ ఆదివారము శెలవు ★

"రిటైరైన తరువాత స్వగ్రామం వెళ్ళిపోతారా? ఇక్కడే ఉంటారా?" నేను ఉంటున్న ఇల్లు ఎప్పుడు ఖాళీ అవుతుందో తెలుసుకోవాలని అతగాడి తపన. నే నుంటున్న ఇళ్ళు కాస్త సౌకర్యంగా ఉంటుంది. ఖాళీ అయితే అందులో చేరిపోవాలనే తొందర!

ఇలా నన్నూ, నా మనసునూ, ధైర్యాన్నీ హూనం చేస్తున్నారు. ముఖ్యంగా నా కొలీగ్సు ఆఫీసులో పెద్దగా నన్ను పట్టించుకుంటున్న వాళ్ళు కూడా తగ్గిపోతున్నారు. 'మరో నాలుగు రోజుల్లో వెళ్ళిపోయే ఆయనతో ఏం పని? ఎందుకు పనికొస్తాడు? ఏం చెయ్యగలడు?' అని చులకన భావం ఏర్పడ్డది వాళ్ళలో.

గ్రాడ్యుయేట్లు, పోస్టు గ్రాడ్యుయేట్లు కన్నా మా అటెండరు వీరాస్వామి మెరు గనిపిస్తున్నాడు అన్ని విషయాల్లోనూ. నేను మరి కొద్ది రోజుల్లో రిటైరవుతానని అతనికీ తెలుసు. ఓదార్పు మాటలు చెప్పాడు. ఇంతకు ముందు కంటే కూడా ఎక్కువ శ్రద్ధా భక్తులు కనబరుస్తున్నాడు నా పట్ల. 'చదివినంత మాత్రాన సంస్కార మబ్బదు, చదివి చదివి గూడ జడుడు గాడె!' అని ఊరికే అనలేదు నార్లవారు. వీరాస్వామికి చదువు రాదు. 'వీ.సా' అని పొడక్షరాలు కష్టం మీద రాస్తాడు అటెండెన్సు రిజిస్టరులో. అయితే ఏం? ఎంత సంస్కారమున్న దతనిలో!

ఈ చదువులు మనుషుల్లో యారొగెన్సును, సెల్ఫిష్‌నెస్‌ను, హిపోక్రసీని, పిరికితనాన్ని నింపుతున్నాయి.

ఎవరు ఎలా ఉన్నా ఏమన్నా ఏం చేసినా, మరి కొద్ది రోజుల్లో నేను రిటైరవటం ఖాయం. ఆ తరువాత ఏం చేయాలి అనే ప్రశ్న హిమాలయంలా నా ముందు నుంచున్నది. సంవత్సరాలకు, తేదీలకు వయసొచ్చిన మాట నిజమే. నా శరీరానికీ, మనస్సుకు ముదిమి దాపురించలేదు. నాలో యౌవనం ఉంది. ఉత్సాహం ఉంది, ఉత్సుకత ఉంది, ఉద్వేగం ఉంది. ఇంకా పని చెయ్యగలను నేను. పని చెయ్యాల్లి నేను, ఉడగని జవసత్వాలు నేను పని చేయ్యాల్సిన అవసరాన్ని కలిగిస్తున్నాయి.

ఇంతకాలం ఉద్యోగం చేసి నేను దోచుకొని దాచుకున్న దేమీ లేదు. నేను ఏదో విధంగా డబ్బు సంపాదించాలి. సంపాదన లేకపోతే రిటైరైన మరుసటి నెల నుంచి ఇంట్లో అందరం పస్తు లుండాల్సిందే. పిల్లల చదువులు మధ్యలో ఆగిపోవాల్సిందే. మమ్మల్ని ఆదుకోగల బంధువు ల్లేరు. మిత్రుల మాట అనుకోవాల్సిన అవసరం లేదు.

ఏ షావుకారు దగ్గరన్నా ఉద్యోగంలో చేరితే? ఏ షావుకారు తెలుసు మనకు? ఒకవేళ ఎవరైనా దయతలచి ఉద్యోగ మిచ్చినా ఆయన ఇచ్చే జీత మెంత? చన్నీళ్ళకు వేన్నీళ్ళు తోడైనట్లు ఆ పెన్షను డబ్బులొస్తే ఎలాగైనా సరిపెట్టుకోవచ్చు. పరమపద సోపాన పటంలో పెద్ద, చిన్న పాములన్నిటినీ దాటుకొని ఆ పెన్షను కాయితాలు చేరాల్సిన చోటుకు చేరే దెన్నటికో?

రిటైర్మెంట్ తరువాత ఏం చేయాలి? ఇల్లు గడిచే దెలాగ? ఒకటే భయం ఆవరించుకున్నది నన్ను.


శివరాత్రి నాడు అందరూ జాగారం ఉంటే నేను నిద్రపోయే ప్రయత్నం చేశాను. తెల్లవారిందాకానైనా ఈ ఆలోచనలతో మథనపడకుండా ఉండగలమనే నమ్మకంతో. కక్ష గట్టి మోగుతున్నాయి సినిమా పాటలు. దేవుడి ఊరేగింపు మేళాలు విజృంభిస్తున్నాయి. నా ప్రయత్నాలు వృథా అయినాయి. నిద్ర పట్టలేదు నాకు.

శివరాత్రి నాడు ఏదో కారణంగా జాగరణ చేశా న్నేను. నాడు గుణనిధిలాగా నాకూ పుణ్యం వస్తే ఎంత బాగుంటుంది! ఉహుఁ పుణ్యం కాదు. పుణ్యఫలం కావాలి నాకు.

రాత్రంతా మంచంమీద అటూ ఇటూ పొర్లుతూ మేల్కొనే ఉన్నాను. శ్రీమతి పక్క ఇంటివాళ్ళ టీవీలో తెల్లవారేదాకా సినిమాలు చూసేందుకు వెళ్ళింది. "మీ మొద్దు నిద్రలో ఇంటిని మరిచిపోకండి. జాగ్రత్త" అని నాలుగైదు సార్లు హెచ్చరించి మరీ వెళ్ళింది. ఆ టీవీ వాళ్ళ ఇంటికి కాపలా కాసేందుకు. ఆవిడ పిచ్చి గాకపోతే నేనంతగా జాగ్రత్త తీసుకునేందుకు ఏముంది ఇంట్లో? ఇదేం విశ్వనాథం గారి ఇల్లా ఏమైనా పోతాయేమో అని కుక్కలా కావలి కాసేందుకు?

ఉదయం అయిదు గంటలకే సినిమా ప్రోగ్రాం ముగించుకొని వచ్చేసింది శ్రీమతి. తల స్నానం చేసి, పెళ్ళి నాటి పట్టు చీర కట్టుకొని దేవుడి ముందు దీపాలు వెలిగించి ఆరుగంటలకల్లా "కాఫీ పెట్టాను లేచి రండి" అంటూ వంటింట్లోంచి కేక వేసింది.

రణగొణ ధ్వనులన్నీ తగ్గిపోయాయి తెల్లవారుజా మయ్యేసరికి. కాస్త నిశ్శబ్ద వాతావరణం ఏర్పడ్డది. కాస్త మాగన్నుగా



## హోంవర్క్


ఉద్యోగి: బాబూ పది కార్డులు, ఇరవై కవర్లూ ఎంత అన్నావు కదా! ఇదిగో కవర్లు.

బాబు: అబ్బే, వాటి ఖరీదెంతో చెప్తే చాలు. నాకు అవి అక్కర్లేదు.

ఉద్యోగి: మరెందు కడిగావు?

బాబు: మరేమో మా హోంవర్క్‌లో అడిగారు.

- గంటి సుబ్రహ్మణ్య శర్మ



నిద్రపట్టింది. శ్రీమతి కేకతో లేచి కూచున్నాను. గబగబా దొడ్లోకి పోయి ముఖ ప్రక్షాళనాదికాలు పూర్తి చేసుకొని వంటింట్లోకి పోయాను కాఫీ సేవనానికి.

నిద్ర లేకపోవటాన ఆవిడ కళ్ళు ఎర్రగా అయిపోయాయి. అయినా ఆమె ముఖంలో పవిత్రత కొట్టవచ్చినట్లు కనిపించింది. "ఇదిగో తీసుకోండి" అంటూ కాఫీ కప్పు చేతి కందించింది. ఆవిడను చూస్తూ కాఫీ చప్పరించటం మొదలుపెట్టాను గోడకానుకుని కూర్చుని.

రాత్రి ఆలోచనలు నన్ను వెంటాడుతూనే ఉన్నాయి. ఆవిడ మొఖంలోకి చూస్తూ "ఇప్పుడింత ఆప్యాయంగా కాఫీ ఇస్తున్నది. రేపు రిటైరైపోయి సంపాదన తగ్గింతరువాత కూడా ఇలాగే చూస్తుందా? ఇంత కాలం నే నెలా ఉన్నా ఉద్యోగం చాటున అన్నీ జరిగిపోయాయి నిరాఘాటంగా. 'ఇక మీదట?' నాలో నే ననుకున్నాను. బయటికి అనలేదు. ఆవిడ ప్రశాంతతను, పవిత్రతను చెడగొట్టట మెందుకు? నాకు నేనే సమాధానం చెప్పుకున్నాను.

ఈమెకు చదువు రాదు. కొత్త పోకడలు తెలియవు. భర్తను, భర్తమీది ప్రేమాను రాగాలను డబ్బుతో కొలవడం తెలీదు. ప్రేమ ముదిరితే భక్తిగా మారుతుందట. ఏ మహానుభావుడో రాయగా చదివిని జ్ఞాపకం. యౌవనంలో నా .పట్ల ఆవిడకున్న ప్రేమ ఇప్పుడు భక్తిగా పరిణమించింది. ఏం భయం లేదు - ఈమె నన్ను ఈసడించుకోదు. ద్వేషించదు. ఆవిడ పట్ల నాకు ఆరాధనా భావం ఉన్నది. మా ఆఫీసు కొలీగ్స్, వీరాస్వామి జ్ఞాపకం వచ్చారు.

ఎందరు ఎన్ని రకాలుగా నన్ను భయపెడుతున్నా నాకు గట్టిగా ధైర్యం చెబుతున్నది శ్రీమతి ఒక్కటే.

"రిటైరవుతున్నందుకు భయ మెందుకండీ? సంతోషపడాలిగాని. మీ కేం తక్కువ? వయసుతోబాటు అనుభవం పెరిగింది. విజ్ఞానం పెరిగింది. దాంతో మీ రేమైనా చెయ్యవచ్చు. మీ కేం - ఆరోగ్యంగా ఉన్నారు. దేవుడి దయ వల్ల నాకూ ఏ రోగమూ, రొష్టూ లేదు. పిల్లలు బాగున్నారు. ఇవాళ గాకపోతే రేపు అక్కర కొస్తారు. ఏదైనా ఉద్యోగం దొరక్కపోతుందేమో చూడండి. లేకపోతే ఏదో పని చేసుకుని బ్రతుకుదాము. ఏదీ దొరక్కపోతే ఇడ్డెన్లమ్ముకుని హాయిగా బ్రతుకుదాము. అంతేగాని లేనిపోని భయాలు పెట్టుకుని కుంగిపోవద్దు" అని సలహా చెప్పింది ఒకసారి. తానే నా భారాన్ని మోస్తానన్నంత భరోసా ఇచ్చింది నాకు. ఆవిడ కున్న ధైర్యం నాకూ ఉంది. కాని నా చుట్టూ ఉన్న వాళ్ళు నన్ను నీరు గారుస్తున్నారు సానుభూతి వచనాలతో.

కాఫీ ముగించుకొని ఇంటి వరండాలో కొచ్చాను. పేపరు వేసి పోయాడు పిల్లవాడు. దా న్నందుకుని చదువుతూ కూచున్నాను. అక్కణ్ణించి లేచి స్నానాదికాలు ముగించేసరికి వంట తయారైంది. భోజనం చేసి ఆఫీను కెళ్ళాను.

ఆఫీసంతా హడావుడిగా ఉంది. సీట్లలో ఎవరూ లేరు. గుంపులు గుంపులుగా చేరి మాట్లాడుకుంటున్నారు. నన్ను చూస్తూనే దగ్గరి కొచ్చాడు ధర్మారావు. "రాత్రి మన సుబ్రహ్మణ్యం పేకాటలో నలభై వేలు పోగొట్టుకున్నాడట. పాపం ఇంట్లో అందరూ ఒకటే ఏడుపు" అన్నాడు. సుబ్రహ్మణ్యానికీ, ధర్మారావుకూ మధ్య పుల్ల వేస్తే భగ్గుమంటుంది. ఇప్పుడు ఎంత సానుభూతి కనబరుస్తున్నాడు!

"నలభై వేలు గాకపోతే యాభైవేలు పోగొట్టుకుంటాడు. అతని కున్నది - పోగొట్టుకోగలడు" అన్నాను.

"అంత అప్పుట. సుబ్రహ్మణ్యాని దంత పైన పటారం" అన్నాడు ధర్మారావు.

"ఏదోలే" అని నే నా విషయంగా అంత ఉత్సాహం కనబరచలేదు.

వెళ్ళిపోయాడు ధర్మారావు.

"గోపాల్రావుకు పెరాలిటిక్ స్ట్రోక్ వచ్చిందట. రాత్రి మద్రాసుకు తీసు కెళ్ళారు. నీకు తెలీదా?" రొప్పుతూ రోజుతూ చెప్పాడు కాంతరావు. పాపం అతను ఆస్తమాతో బాధపడుతున్నాడు చాలాకాలంగా.

నవ్వాలో, ఏడవాలో తెలీలేదు నాకు. నా రిటైర్మెంట్ గురించి మాట్లాడకుండా ఉండేవాడు గాదు పాపం!'

"గోపాల్రావును చూసొద్దామని వెళ్ళాడు చక్రపాణి. పాపం అతనికి ఒకటే వాంతులు. సెలవు చీటీ పంపించాడు" అన్నాడు కాంతరావు.

రోకలి పోయి రోలుతో మొర పెట్టుకున్నట్లు వాళ్ళివన్నీ నా కెందుకు చెబుతున్నారో అర్థం కాదు. త్వరలో రిటైరైపోతున్న వాడిని. నే నేం చెయ్యగలను? అప్పు లివ్వగలనా? వైద్య సదుపాయాలు సమకూర్చగలనా? నా బాధ నాది, వాళ్ళ బాధ వాళ్ళది. అలా మొద్దుబారిపోయింది మనసు.

ఎంత చెట్టుకు అంత గాలి అన్నట్లు ఏ వ్యక్తికుండే సమస్యలు ఆ వ్యక్తి కుంటాయి. ప్రతి జీవీ బ్రతికినన్నాళ్ళూ ఏదో ఒక సమస్యతో పోరాడాల్సిందే. లాంగ్‌ఫెలో చెప్పిన పద్యం జ్ఞాపకం వచ్చింది. 'జీవిత రణరంగంలో వీరుడిలా పోరాడు - పశువులా పారిపోవద్దు.' అన్నా డతను.

సమస్యలు తలుచుకొని వగస్తూ కూచునే కంటే వాటితో తలపడటమే మంచిది.

మరి కొద్ది రోజుల్లో రిటైరు కాబోతున్నానని రాత్రంతా భయపడిన, బాధపడిన నాకు ఇప్పుడనిపిస్తున్నది- రేపే రిటైరైతే ఎంత బాగుంటుంది! సమస్య మనల్ని ఆహ్వానించే దాకా కాచుకొని ఉండకుండా మనమే దాన్ని రమ్మని ఆహ్వానిస్తే, సరిపోతుంది. త్వరగా తాడో పేడో తేల్చుకోవచ్చును. విజయమో, వీరస్వర్గమో ఏదో ఒకటి లభించకపోదు. సృష్టిలో ఏది ఎలా జరగాలో అలాగే జరుగుతుందిగాని మన ఇష్టం వచ్చినట్లు దేన్నీ జరిపించలేము. ఆ ధృఢ నిర్ణయంతో ఉన్నాను. అయాం రెడీ టు ఫేస్ ది ఇనెవిటబుల్ విత్‌ఔట్ ఎనీ ఫియర్. ★

